**కథ**

# డబ్బు తినే మనుషులు

రాజేశ్వరి భర్త మంచం ప్రక్కనే వాలుకుర్చీలో కునుకుతోంది. ఆమె తృప్తిగా నిద్రపోయి మూడునెలలు దాటింది. ప్రస్తుతం తన భర్త ఆరోగ్య పరిస్థితిలో సుఖనిద్ర ఆమెకు అమానుషమైన ఆడంబరమే. ఆమె పదిలక్షల ఆస్తిగల తల్లిదండ్రుల ముద్దుల కూతురు. ఒకే ఒక అన్నకు గారాల చెల్లెలు. యాభై లక్షల ఆస్తికి వారసుడైన మృత్యుంజయరావు భార్య! అయినా..వీటిలో ఏ ఒక్క హోదాగానీ, ఏ ఒక్క రూపాయిగానీ ఆమెకు ఓదార్పు యివ్వలేకపోతోంది. ఆమె కన్నీటిని తుడవలేకపోతోంది.

“రాజీ! వాడి దగ్గర నేనుంటా....నువ్వు కాసేపన్నా కునుకుతియ్యి” కోడలి భుజంమీద చెయ్యి వేసి ఆప్యాయంగా అన్నాడు ఆదినారాయణ.

“ఫరవాలేదు మామయ్యా! నేను మేలుకోగలను!” అందామె. భర్త ముఖంవైపే చూస్తూ. ఇంజక్షన్ల మత్తులో నిద్ర, మత్తుసడలితే ఆయాసంతో నెలరోజులుగా మరీ బాధపడుతున్నాడు అతను.

“ఎన్నాళ్లిలా మేలుకుని ఉండగలవు? వాడితోపాటు నువ్వూ రోగిష్టిదానిలా తయారయ్యావు. లే, వెళ్లి కాసేపు నడుం వాల్చు”

“ఈరోజేమిటో మరీ ఎక్కువగా ఆయాసపడుతున్నారు. నేనే ఉంటాను. పైగా మధ్య మధ్య యూరిన్ పట్టాలి. ఇలాంటి పనులన్నీ..కట్టుకున్నదాన్ని నేనుండగా మీరు చెయ్యటం..” అంటూన్న ఆమెను వారిస్తూ..

“రాజీ! వాడు ముందు నాకు కొడుకయ్యాకే నీ భర్తయ్యాడు! నామాట విని లేమ్మా!”

> **భర్త వైఖరిని నీలమణి పిసినారితనమని విమర్శించటం కద్దు. దానికతని సమాధానం ఒక్కటే. “డబ్బులేక ఖర్చుపెట్టలేకపోతే దరిద్రం. ఉండి ఖర్చుపెట్టలేకపోతే..పొదుపు! దరిద్రం తప్ప మరో ఆస్తి లేనివాళ్లు దాన్నే పిసినారితనమని విమర్శిస్తుంటారు!”**

రాజేశ్వరి భర్త ముఖంలోకి మరోసారి చూసింది. సిలిండర్‌లోని ఆక్సిజన్ ట్యూబుద్వారా అతని శ్వాసకోశాల్లోకి పరిగెడుతూ మృత్యువుతో పోరాటానికి సహకరిస్తోంది. అలాంటి పరిస్థితిలో తను పడుకున్నా నిద్ర మాత్రం రాదు. కానీ, తనక్కడినుంచి లేచేవరకూ మామగారు ఒప్పుకోరు.

“నీ తండ్రి లాంటివాణ్ణి, నామాట విను”

“మామయ్యా..బొంబాయి డాక్టర్లు చెప్పినట్లే ఆయన్ని అమెరికా అయినా తీసికెళదాం..ఎంత డబ్బు ఖర్చయినా ఫరవాలేదు. నా భర్త నాకు దక్కితే చాలు. నా పసుపు కుంకుమలు కాపాడండి మామయ్యా?”

‘తండ్రిలాంటి’ అన్న ఒక్కమాటతో రాజేశ్వరి తన గుండెల్లో గూడుకట్టుకున్న బాధనంతా కుమ్మరించేసింది.

“అలాగేనమ్మా తప్పకుండా తీసికెళదాం!”

అంతటితో రాజేశ్వరి మనస్సు కొంచెం తేలికపడినట్లుంది. ఈ రాత్రికేం ప్రమాదం లేదని డాక్టర్ చెప్పిన మాటల్ని పదే పదే మననం చేసుకుంటూ అయిష్టంగానే లేచింది.

పడుకున్న పది నిమిషాల్లో నిద్ర, మేలుకువ కాని మగతలోకి జారిందామె.

రాజీ ఖాళీ చేసిన కుర్చీలో కూర్చొని భగవద్గీత తెరిచాడు ఆదినారాయణ కర్తవ్యం గురించి ఆలోచిస్తూ.

ఒక గంట గడిచింది. ఆదినారాయణ లేచి, రాజేశ్వరి పడుకున్న గదిలోకి పిల్లిలా వెళ్లాడు.

“రాజీ రాజీ!” కొంచెం పెద్దగానే పిలిచాడు.

ఆమె పలకలేదు.

ఆదినారాయణ వెళ్లిపోయాడు.

వెంటనే ‘క్లోరోఫాం’ తడిపిన దూది తెచ్చి ఆమె ముక్కు దగ్గరుంచాడో వ్యక్తి. మరో యిద్దరు దిండుతో ప్రవేశించారు!

వాళ్లు అంతర్రాష్ట్రీయ బందిపోట్లు కాదు. రాజేశ్వరికి స్వయానా మరుదులు, మృత్యుంజయరావు తోడబుట్టిన తమ్ముళ్లు!

పది నిమిషాల్లో ఆ ఇంటి కోడలు శాశ్వత నిద్రపోయింది.

ఆ దారుణానికి ఏకైక సాక్షి..నీలమణి!

ఆమె సాక్ష్యం చెప్పదు! ఎందుకంటే..ఎప్పటికీ వాడిపోని ప్లాస్టిక్ పూలదండతో గోడకి ఉరితియ్యబడి ఉందామె!

★★★

ఆదినారాయణకి నలుగురు కొడుకులు. ఇన్‌కంటాక్స్ తప్పించుకుందుకు పసి పిల్లల్ని కొడుకులే భాగస్తులుగా లెక్కలు చూపిస్తూ బియ్యం వ్యాపారం చేస్తున్నాడు. ఇది బయటకు కనిపించే వ్యాపారం. కాగా, అతనికి పంచప్రాణాలూ అయిన వ్యాపారం మరొకటుంది...ఫైనాన్స్ బిజినెస్ అని ఆధునికంగా పిలుపబడుతున్న వడ్డీవ్యాపారం. అతని దృష్టిలో ధనమే దైవం! ఈ ప్రపంచంలో నీకిష్టమైన మూడు వస్తువుల పేర్లు చెప్పమంటే- ‘డబ్బు డబ్బు డబ్బు’ అంటాడు. యస్సెస్సెల్సీ చదువుతూ మధ్యలో మానేసినా అప్పటికే నేర్చుకున్న గణితశాస్త్రాన్ని మాత్రం సద్వినియోగం చెయ్యటం నేర్చుకున్నాడు. భూమి సూర్యుడి చుట్టూ తిరుగుతున్నట్లు..డబ్బు చుట్టూ తిరిగే ఆదినారాయణ ఒకసారి మేనమామ మీద ప్రోనోటు దావావేసి గెలవటంతోపాటు, అవినీతి అంటని పెద్దకుటుంబీకుడైన జడ్జీగార్ని కూడా తన ఖాతాదారుని చేసుకున్నాడు!

చిన్నసైజు రక్తపాత యుద్ధంతో తండ్రినించీ మూడు లక్షల క్యాష్ పంచుకుని సొంత వ్యాపారం ప్రారంభించి, అయిదేళ్ల ఆస్తిని ఎనిమిది లక్షలు చేశాడతను. అప్పటికతనికి ముగ్గురూ కొడుకులే! తనతో కలిపి వాటావేస్తే ఒక్కొక్కరికి వచ్చేది కేవలం రెండులక్షలు! పైగా నీలమణి గర్భవతి. అంటే వాటాలు యింకా పెరుగుతాయి!

అదే పెద్ద దిగులైపోయింది ఆదినారాయణకి. ఆస్తిని పెంచే ప్రయత్నాలు యుద్ధప్రాతిపదికలో ప్లాన్ చేస్తున్నాడు. కువైట్ గల్ఫ్‌లో ఉండిపోబట్టిగానీ..బెజవాడ పక్కనుండి వుంటే సద్దాం కంటే ముందు ఆదినారాయణే ఆక్రమించేవాడేమో!

ఈసారి ఆడపిల్ల కావాలనుకుంది నీలమణి. తన కోరిక తీర్చమని ముక్కోటి దేవతలతోపాటు అన్ని మతాల దేవుళ్లనీ ప్రార్థించింది. ఆమె మనసులో కోరిక తెలుసుకుని ఆదినారాయణ నిర్ఘాంతపోయాడు.

‘ఆడపిల్ల సగం ఇల్లు ఖాళీ చేసిపోతుంది’ అనుకున్నాడు దిగులుగా. ఆడపిల్లంటే అణుబాంబుని మించిన సమస్యగా భయపడ్డాడు. నాలుగో బిడ్డ కూడా మగ పిల్లవాడే కావటంతో కుదుటపడ్డాడు. మరోసారైనా ‘ఆడపిల్ల పుట్టదని నమ్మకమేమిటి?’ అన్న ఆలోచన రాగానే భార్యని ఆపరేషన్‌కి ప్రోత్సహించాడు ఆమె ఆరోగ్య పరిస్థితిని సాకుగా చూపుతూ!

నీలమణి ఒప్పుకోలేదు.

“అయితే నేనే చేయించుకుంటాను” అన్న ఆదినారాయణ వెంటనే చేయించుకున్నాడా? అంటే అదీ లేదు. ప్రభుత్వ ఉచిత శిబిరం కోసం దాదాపు ఆర్నెల్లు ఆగాడు. దానికిమాత్రం డబ్బెందుకు ఖర్చుపెట్టాలి? ఎదురుడబ్బు వస్తుంటే? అన్నదతని వాదం.



ఓసారి ఇల్లు కట్టించమంది నీలమణి.

"ఇప్పుడు మనముంటున్నంత యిల్లు కట్టించా లంటే కనీసం నాలుగైదు లక్షలవుతుంది. స్థలానికి రెండులక్షలు! వెరసి ఆరేడు లక్షలు ఖర్చవుతుంది. దానికి వడ్డీ నెలకి అథమపక్షం పన్నెండువేలు. ఇప్పుడు మనం నెలకి రెండువేలు అద్దె కడుతున్నాం. అంటే ఇల్లు కట్టించుకోనందువల్ల నెలకి పదివేలు సంపాదిస్తున్నట్లేగా!" వడ్డీలూ గట్రా లెక్కలు వెయ్యటంలో అతని మెదడు కాలిక్యులేటర్ కన్నా వేగంగా పనిచేస్తుంది. ఖర్చుపెట్టని ప్రతి రూపాయి రెండు రూపాయలు సంపాదించినట్లేనన్నది అతని జీవితాన్ని నడిపిస్తున్న ప్రధాన ఆర్థికసూత్రం.

భర్త వైఖరిని నీలమణి పిసినారితనమని విమర్శించటం కద్దు. దానికతని సమాధానం ఒక్కటే. "డబ్బులేక ఖర్చుపెట్టకపోతే దరిద్రం. ఉండీ ఖర్చుపెట్టక పోతే..పొదుపు! దరిద్రం తప్ప ఏ ఆస్తిలేనివాళ్లు దాన్నే పిసినారితనమని విమర్శిస్తుంటారు!"

ఆదినారాయణ ఆస్తి పాతిక లక్షలు దాటింది. బిడ్డలు ఎదిగారు. పై చదువులు చదవాలని పట్టుబట్టిన పెద్దకొడుకులిద్దర్నీ నాలుగు రోజులు నిరాహారదీక్ష చేసి మరీ లాంగదీసి వ్యాపారంలో పెట్టాడు. అన్నలకి దొరికిన ప్రోత్సాహం చూసి, మూడోవాడు టెన్తుతో చదువు ఆపేస్తే...నాలుగోవాడు గజినీ ఫెయిల్లో నాలుగేళ్లుగా టెన్తులోనే డేకుతున్నాడు.

క్రమంగా ఆదినారాయణ కొడుకులు తండ్రిని మించిన తనయులైనారు. 'అశ్వత్థంలో వేలు ముంచితే పావలా యిస్తానంటే-అందుకు సిద్ధపడే ఆదినారాయణకి, కాలు ముంచితే ఎంతిస్తావని బేరమాడే కొడుకుల్ని చూసుకుంటుంటే చెప్పలేనంత గర్వంగా ఉండేది!

ఆదినారాయణ వయస్సు యాభై చేరువ పడింది. ఒక్కోవాటాకీ పాతిక లక్షల ఆస్తి పొప్పున పోగెయ్యటం అతని లక్ష్యం! అది నెరవేరేవరకూ ఆరోగ్యంగా జీవించి ఉండాలని ఆశ! తనకి పూర్ణాయువూ, ఆరోగ్యమూ ప్రసాదిస్తే ఏటా కాలినడకన కొండకొచ్చి తలనీలాలు సమర్పించుకుంటానని వేంకటేశుని మొక్కుతుంటాడు. ఆదినారాయణ బుర్రతో ఆలోచిస్తేనే అలా మొక్కుకోవటంలో ఉన్న ఎకనమిక్స్ ఎవరికైనా అర్థమవుతుంది.

దేవుడతని మొర ఆలకించాడా! అన్నట్లు అదృష్టం సోమసుందరం రూపంలో ఆదినారాయణ ఇంటి తలుపు తట్టింది.

సోమసుందరం యాభైలక్షల ఆస్తికి ఏకైక వారసుడు. అయినా..తల కొరివిపెట్టే దిక్కు అల్లుడి రూపంలోనైనా లేదు. పున్నామనరక భయం కన్నా ఆస్తి అనాథ అవుతుందన్న దిగులుతో మనశ్శాంతి కరువైంది. యోగ్యుడెవరైనా కుదిరితే దత్తత, చేసుకోవాలన్న నిర్ణయం దరిమిలా ప్రయత్నించగా..ఆదినారాయణ గురించి తెలిసింది. బీరకాయపీచు చిక్కుతీసుకుంటూ పోతే ఎక్కడో బంధుత్వం కూడా కలుస్తుందట!

ఆదినారాయణ పెద్దకొడుకునే అడిగాడు సోమసుందరం.

"చేతికందొచ్చినవాడ్ని యివ్వటం..నావరకెలా ఉన్నా, నా భార్య ఒప్పుకోదు" నసిగాడు ఆదినారాయణ.

"నాకా వృద్ధాప్యం మీదపడుతోంది. దత్తుడికి వెంటనే పెళ్లిచేసి మనవణ్ణి కళ్లారా చూసుకోవాలని నా ఆశ. కాదనకు" ప్రాధేయపడ్డాడు సోమసుందరం. దత్తతకు ఖర్చుంగా రెండులక్షలకు ఒప్పందం కుదిరింది.

"రెండులక్షల కోసం చెట్టంత కొడుకుని అమ్ముకుంటావా?" కన్నీళ్ల పర్యంతమైంది నీలమణి.

"మూర్ఖంగా మాట్లాడతావేమిటీ? ఉన్నపళంగా యాభైలక్షల ఆస్తికి వారసుడవుతాడనిగానీ..వాడు నాకు మాత్రం కొడుకు కాదా?" అంటూ అక్కడే ఉన్న మృత్యుంజయరావుని చూశాడు ఆదినారాయణ. దత్తు వెళ్లటానికి ఒప్పుకోనంటాడని ఆశపడింది కన్నతల్లి! కానీ అతని ముఖంలో అలాంటి ఛాయలేవీ మచ్చుకైనా కన్పించలేదు.

"నేను వెళితే ఇక్కడ నా వాటా ఆస్తి?" అంటున్న కొడుకుని చూసి చేష్టలుడిగిపోయింది నీలమణి.

"యాభై లక్షల ఆస్తికి వారసుడివి కాబోతూ అయిదు లక్షలకి కక్కుర్తిపడతావేరా?" విసుక్కున్నాడు ఆదినారాయణ.

"నేను వెళితే మీకు అయిదులక్షలు మిగులుతాయి కదా! నాకు రాబోయే ఆస్తిలో రెండులక్షలకి నువ్వెందుకు కక్కుర్తిపడటం?" ఆదినారాయణ ఆశ్చర్యపోయాడు. సోమసుందరం అతని జాగ్రత్తకి ఆనందపడుతూ, 'తానాశించిన యోగ్యుడితడే'నన్న నిశ్చయానికొచ్చేశాడు.

"మృత్యుంజయా! నువ్వేనట్రా ఇలా మాట్లాడుతున్నది?" అన్నాడు తండ్రి.

"రక్తమహిమ! ఆనందించండి!" చురక అంటించింది నీలమణి.

"కన్నది నువ్వేగా!"

"మీ పెంపకం మాటో?!"

మొత్తానికి యిచ్చిపుచ్చుకోవటాలేమీ లేకుండా దత్తత ఖాయమైంది. తరువాత మూడు నెలలలోపే దత్తపుత్రుడి పెళ్లి వైభవోపేతంగా చేశాడు సోమసుందరం. అయిదు లక్షల కట్నం, రెండులక్షల లాంఛనాలతో రాజేశ్వరి ఆ ఇంటి కోడలైంది.

ధనానికీ, దారిద్ర్యానికీ పొత్తుకుదరదు. విజాతి ధృవాలు ఆకర్షించుకునే అయస్కాంత లక్షణం ఇక్కడ వర్తించదు. పెళ్లైన మరుక్షణం నించీ అరవై లక్షల ఆస్తిపరుడైన మృత్యుంజయరావు..ఆరేళ్లు గడిచినా తండ్రి కాలేకపోయాడు. పెంపుడు తండ్రిని తాతని చెయ్యలేక

శాంతిశ్రీ


# చెవి శస్త్ర చికిత్సను చూపే యానిమేషన్

యానిమేషన్ చిత్రాల్ని ఇపుడు మనం ఎన్నో చూస్తున్నాం. టీవీల్లోనే కాదు, థియేటర్లలో కూడా యానిమేషన్ చిత్రాలు ప్రజాదరణ పొందుతున్నాయి. అయితే యానిమే



షన్ టెక్నిక్ ఉపయోగించి ఇంకా చాలా చెయ్యొచ్చని నిరూపించాడు బెంగుళూరుకు చెందిన లాయిడ్ రాబర్ట్స్. రాబర్ట్స్ రూపొందించిన 'యానిమేటెడ్ స్టేప్ డెక్టోమీ'ని ఇటీవల కొచ్చిన్‌లో జరిగిన అఖిల భారత ఇఎన్‌టి సదస్సులో ప్రదర్శించారు.

రాబర్ట్స్ తయారుచేసిన ఈ యానిమేటెడ్ విభాగంలో చెవికి చేసే శస్త్ర చికిత్సా విధానాన్ని విపులంగా, ఒకదాని వెంబడి ఒకటి చూపించడం జరుగుతుంది. దీనివలన చెవికి శస్త్ర చికిత్స చేయించుకునే వారు వారి చెవికి జరగబోయే శస్త్ర చికిత్స తీరుతెన్నుల్ని గురించి ముందు గానే చక్కగా అర్థం చేసుకునే వీలవుతుంది. ఈ మెడికల్ యానిమేషన్‌ని జయానగర్‌లోని మీనాక్షి ఇఎన్‌టి కేర్ సెంటర్‌కు చెందిన డా.పి.ఎస్. ప్రదీప్‌కుమార్ ఉపయోగిస్తున్నారు. స్టేప్ డెక్టోమీ చెవి ఆపరేషన్ చేయించుకునేవారికి ఈ యానిమేషన్ చూడడం వలన ఎంతో



ప్రయోజనం వుంటుంది. బి.కాం. చదివిన రాబర్ట్స్ 15 సంవత్సరాలు అడ్వర్‌టయిజింగ్‌లో పనిచేసాక యానిమేషన్ వైపు దృష్టి మరల్చాడు. ఈ రంగంలోకి వచ్చాక రాబర్ట్స్‌కి ఐ.టి నుంచీ, ఫార్మాస్యూటికల్ విభాగాల నుంచీ క్లయింట్స్ వస్తున్నారు.

''నేను సి.డి.రోమ్స్‌తో మొదలెట్టాను. వాటిని డిజైన్ చేసి యానిమేషన్‌ని దానిలో ప్రతిష్టిస్తున్నాను. యానిమేటెడ్ కారెక్టర్ ఎలా కదులుతుందో తెల్సుకుని ఆ విధంగా దీన్ని మక్కీకి మక్కీ రూపకల్పన చేయడం ఎంతో అవసరం. కళ్ళ కదలిక, పెదవుల కదలిక, శరీర భాగాల కదలికలను గుర్తుపెట్టుకుని కదలికలోని మార్పులను ప్రతి అణువూ ప్రతి ఫ్రేమూ మారుస్తూ పోవాల్సిందే! ఇది చాలా టైము తీసుకునే కష్టమైన పని. చివరిగా పూర్తయినాక చూస్తే దీని కోసం ఇంత కష్టపడినా ఫర్వాలేదనిపిస్తుంది'' అన్నాడు రాబర్ట్స్.

★

పోయాడు.

కొడుకు దూరమైనాడన్న బాధతో సీ మణీ, మనవడు పుట్టలేదన్న దిగులుతో సోమసు వరం దంపతులూ ఈ లోకం విడిచి వెళ్లటం, ఆస్తిప లు మరింత ఆస్తిపరులు కావటం మినహా మరే ఇత మార్పులూ జరగలేదు.

★★★

మృత్యుంజయరావుకి కొద్దిపాటి శ్రమ కే ఆయాసం వస్తుంది. పరీక్ష చేసి గుండె జబ్బుగా ిర్ధారించారు డాక్టర్లు. బయటపడటమైతే ఆలస్యమైంద గానీ..అతని పరిస్థితి వేగంగా క్షీణించసాగింది.

నీరసంతో మంచం మీద మనిషి తయారయ్యాడు.

మరోగదిలో..కన్న తండ్రీ, తమ్ముళ్లూ అతని పరిస్థితి గురించే సీరియస్‌గా చర్చిస్తున్నారు. తాన తిన్నా, తినకపోయినా మామగారికీ, మరుదులకీ వండివార్చక తప్పదు గనుక..రాజేశ్వరి వంటగదిలో ఉ ది.

''అమెరికా వెళ్లిందాకా బ్రతు తాడా?''

''ఆపరేషన్ మధ్యలో పోతే...?''

''అయిదారు లక్షలు ఖర్చుపెట్టి..బ్ర కినా ఎంతకాలం?''

''బ్రతుకుతాడనే అనుకుందాం. గా బొమ్మ బ్రతుకేగా..అయినా, ఆపరేష ఖర్చులటుంచి, దానిమీద వడ్డీ అయి సంపాదించగలడా అని..'' ముగ్గురు కొ కుల మాటలు విన్న ఆదినారాయణ గొం కలిపాడు.

''అమెరికా వెళ్లటం, వాడు బ్రతకట బ్రతక్కపోవటం కాదు అసలు సమస్య! వాడికా..పిల్లల్లేరు. ఖర్మగాలి చస్తే..ఇంత ఆస్తీ దానిదవుతుంది. అది మనలో ఎంమక్కలుస్తుంది? దాని అన్నలేడూ! దాని బుద్ధి ఎన్నివంకర్లు పోతుందో ఎవరెరుగుదురు? అరవై లక్షల ఆస్తి..దాని గురించి ఆలోచించండి ముందు''

అయిదు నిమిషాల తరువాత కొడుకుల చెవులు తండ్రి నోటి దగ్గర చేరాయి.

★★★

దిండు పక్కన పడేసి, రాజేశ్వరి గదినుండీ మృత్యుంజయరావు మంచం దగ్గర చేరారు అందరూ! అప్పుడే మగతనించీ మేలుకున్నాడతను. చుట్టూ కళ్లు మాత్రమే త్రిప్పి చూస్తూ-

''నాన్నా! రాజీ ఏది?'' అడిగాడు నీరసంగా.

''కాసేపు నిద్రపొమ్మని నేనే పంపాను. పడుకుంది''

''నాన్నా! నన్నెలాగైనా బ్రతికించండి నాన్నా! అమెరికా వెళదాం!''

''అలాగే! మరి..నువ్వు చూడబోతే ఆక్సిజన్ ట్యూబ్ లేకుండా అయిదు నిమిషాలైనా ఉండగలిగేలా లేవు. విమానంలో ఇరవై గంటల ప్రయాణం! రేయ్, చిన్నా..ఆ ట్యూబు తీసెయ్! అదిలేకుండా ఎంతసేపుండగలడో చూద్దాం!''

ఆక్సిజన్ ట్యూబు తీసిన రెండు నిమిషాల్లో రొప్పటం ప్రారంభించాడు మృత్యుంజయరావు. కళ్లు తేలిపోతున్నాయి. కళ్లముందు అమ్మ కనిపిస్తోంది. ''నన్ను కడుపుకోతకి గురిచేసి ఎంత నిర్దయగా దత్తత వెళ్లిపోయావురా?'' అంటోందామె.

''లేదమ్మా! నేనెప్పటికీ నీ కొడుకునే! డబ్బు...ఆస్తి కోసం ఆశపడ్డానమ్మా! నన్ను క్షమించమ్మా! దేవుడా! నా యావదాస్తీ నీకు యిచ్చేస్తాను. నన్ను కాపాడు. నాకు బ్రతకాలని వుంది..'' మూగరోదన.

దేవుడు లంచగొండి కాదనీ, అవినీతికి అంకితమై ఎవరెలా ఆడమంటే అలా తైతక్కలాడే కీలుబొమ్మకాదనీ గ్రహించే సందర్భం ప్రతి మనిషి జీవితంలోనూ అనివార్యం! సాధారణంగా అది చివరి అధ్యాయమవుతూంటుంది గనక పరివర్తన కవకాశం ఉండదు.

మృత్యుంజయరావు ఒళ్లు చల్లబడుతోంది. ఊపిరందక ఉక్కిరిబిక్కిరవుతున్నాడు.

మరో పది నిముషాల్లో అచేతనంగా..

తీసిన ఆక్సిజన్ ట్యూబ్‌ని తిరిగి ముక్కులో అమర్చి, ఫోన్ అందుకుని డాక్టర్ నంబర్ డయల్ చేస్తున్నాడు ఆదినారాయణ!

★

